# ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కలెక్టర్ స్నేహ శబరీష్





తొలి సమయం కొత్తగూడ 11 మార్చి 2026

పట్టణంలోని నగరపాలక సంస్థ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమమైన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలులో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు షెడ్యూల్ ప్రకారం కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు అన్ని ప్రధాన కార్యాలయాలలో ఫైళ్ల క్లియరెన్స్, సానిటేషన్ తదితర అంశాలపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా కలెక్టర్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కార్యాలయ పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెంటనే క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కార్యాలయంలో ఉన్న అనవసరమైన స్క్రాప్‌ను వెంటనే తొలగించాలని సూచించారు. సుమారు గంటన్నరకు పైగా కార్యాలయంలో ఆమె తనిఖీలు నిర్వహించి, పలు ఫైళ్లను స్వయంగా పరిశీలించారు. వివిధ పనుల కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయాలని, వారి సమస్యలను సవివరంగా పరిశీలించి తగిన విధంగా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ పరిధిలో ఉన్న అంతర్గత ఫైళ్ల క్లియరెన్స్‌తో పాటు అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. నగర పరిధిలోని కాలనీల్లో విద్యుత్, త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, సానిటేషన్ పనులను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని పేర్కొన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా నియమితులైన ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన మండలాలు, ప్రాంతాల్లో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు జ్యోతి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసిల్దార్ రాజేశ్వరరావు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచిన సర్పంచ్ కిరణ్





తొలి సమయం కొత్తగూడ 11 మార్చి 2026

కొత్తగూడ మండలంలోని సాధిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈక ముత్తయ్య, ఈక సారయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించారు. వారి దశదిన కర్మల సందర్భంగా కుటుంబాలకు సహాయం అందించేందుకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు సాధిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ ఆలూరి కిరణ్ కుమార్ ఇరు కుటుంబాలకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం సమాజ బాధ్యత అని తెలిపారు. మంత్రి సీతక్క సూచనల మేరకు కుటుంబాలకు సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్లా నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ పులుసం సరోజనపాపయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ శిబిరం విజయవంతానికి బి జె పి పిలుపు



తొలి సమయం కొత్తగూడ 11 మార్చి 2026

గూడూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ శిబిరం నిర్వహణకు సంబంధించి ముందస్తు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మానుకోట జిల్లా బీజేపీ అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రజలకు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల 1415 సంవత్సరాల బాలికలకు క్యాన్సర్ నివారణ కోసం ఉచితంగా వ్యాక్సిన్ అందించే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ భయాలు నెలకొన్న సమయంలో కూడా భారతదేశ ప్రజలు సుఖసంతోషాలతో జీవించడానికి ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన దక్షతే కారణమని అన్నారు. త్వరలో గూడూరు మండల కేంద్రంలో నిర్వహించనున్న పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెల్పూర్ వెంకన్న, మే రెడ్డి సురేందర్, పోదీల నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నల్లగొండ అనిల్, జిల్లా నాయకులు మెరుగు మల్లయ్య, నాగరాజు, మోతిలాల్, బోడ వెంకన్న, సర్పంచులు కమల, గుండెల వీరన్న, సాయి కుమార్, నాయకులు కోర అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్కో జాతీయ శిక్షణకు వ్యవసాయ అధికారి ఉదయ్ ఎంపిక

తొలి సమయం కొత్తగూడ 11 మార్చి 2026



కొత్తగూడ మండల వ్యవసాయ అధికారి (ఏఓ) జక్కుల ఉదయ్ గారు జాతీయ స్థాయి శిక్షణకు ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. వ్యవసాయ రంగంలో వస్తున్న అత్యాధునిక మార్పులు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కోపరేటివ్ లిమిటెడ్ (ఇఫ్కో) సంస్థ బెంగళూరులో ప్రతిష్టాత్మక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ శిక్షణలో ముఖ్యంగా నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక ఎరువుల వినియోగంపై సవివరంగా అవగాహన కల్పించనున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ఆరుగురు వ్యవసాయ అధికారుల్లో మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ గారు కూడా ఉండటం విశేషం. ఐదు రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో పాల్గొని పొందిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో రైతులకు వివరించి, సాగు ఖర్చులను తగ్గిస్తూ దిగుబడులను పెంచే దిశగా కృషి చేయనున్నారు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ, జాతీయ స్థాయి శిక్షణకు ఎంపికైన వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ కు రైతులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

## పెబ్బేర్ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు బహుమతులు ప్రధానం ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్



తొలి సమయం పెబ్బేరు మార్చి 11

తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కాలేజ్ పెబ్బేరు నందు ఫిబ్రవరి 28న నేషనల్ సైన్స్డేసందర్భంగావిద్యార్థులకు కాంపిటీటివ్ ఈవెంట్స్ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా క్విజ్ పోటీల్లోచింతకుంటయశ్వంత్, మనీష్ లు,డ్రాయింగ్ కాంపిటీషన్లో నయనిక, హేమశ్రీ వైష్ణవి, రంగోలి పోటీల్లో కావ్య దీక్షిత స్రవంతి మీనాక్షి, వ్యాసరచన పోటీల్లో రితిక, ఏకాంబరి కార్తిక్, యానాద్వైత్ మంచి ప్రతిభ కనబరిచారు. అదేవిధంగా అదేవిధంగా సైన్స్ ఎగ్జిబిట్ ప్రదర్శనలో భాగంగా ధనుష్ అక్షిత్, గీతాన్విత, అమృత, నిఖిల్ లు బహుమతులను అందుకున్నారు. ఈబహుమతుల ప్రధాన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ కుమార్, సైన్స్ అధ్యాపకులు చిన్న గోపాల్, ఫకీరయ్య, వేణు, హేమలత, స్వాతి, అధ్యాపకులు చిన్నయ్య, డాక్టర్ సి డి బుచ్చయ్య, విజయలక్ష్మి, అబ్దుల్ మోసిన్, మంగమ్మ, గంగాధర్, రమేష్, నర్సింహులు, సుమిత్ర, రవికుమార్, నాగమణి, ఖదీర్, హాఫీజ్, అంజనీ దేవి, సాహిత్య పిడి కమలాకర్, మంజునాథ్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు స్థల కేటాయింపు చేయాలి

### మున్సిపల్ చైర్మన్‌కు పెబ్బేరు మండల గౌడ సంఘం వినతి పత్రం

తొలి సమయం పెబ్బేరు మార్చి 11




పెబ్బేరు మండల కేంద్రంలో బహుజన ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు తగిన స్థలాన్నికేటాయించాలని పెబ్బేరు మండల గౌడ సంఘం నాయకులు కోరారు. బుధవారం ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్‌కు వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్డు వద్ద లేదా రంగాపూర్ బైపాస్ రోడ్డు సమీపంలో విగ్రహ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలించి కేటాయించాలని విన్నవించారు. ఈవిగ్రహావిష్కరణ ద్వారా బహుజన వీరుని స్మృతిని చాటుకునే అవకాశం కలుగుతుందని వారు పేర్కొన్నారు. మున్సిపాలిటీ కార్యవర్గం త్వరిత గతిన స్పందించి స్థలాన్ని అప్పగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోమండల గౌడ సంఘం అధ్యక్షుడు మాచర్ల శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు ఎస్. రమేష్ గౌడ్, వి. ఉమేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి, జి. రాఘవేంద్ర గౌడ్, పి. రాజు గౌడ్ పబ్బ శేఖర్ గౌడ్, కుందేన భాస్కర్ గౌడ్, దామోదర్ గౌడ్, సర్వయా గౌడ్, బలరాం గౌడ్, రామన్ గౌడ్, వెంకటేష్ గౌడ్, మరియు ఇతర గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కవిత దీక్షకు మద్దతు తెలిపిన బిరుదురాజు వెంకటేశ్వర రాజు



తొలిసమయం, హైదరాబాద్, మార్చి 11:

వెలుగుమట్ల బాధితులకు మద్దతుగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష మూడో రోజుకు చేరుకుంది. ఖమ్మంలో దీక్ష చేపట్టిన కవితను పోలీసులు బలవంతంగా హైదరాబాద్ తరలించిన విషయం తెలిసిందే. దీంతో హైదరాబాద్లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలోనే ఆమె తన దీక్ష కొనసాగిస్తున్నారు. వెలుగుమట్ల భూ బాధితులకు న్యాయం జరిగి కూల్చిన ఇళ్ల స్థానంలోనే కొత్త నివాసాలు కట్టిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చేంత వరకూ తన నిరాహార దీక్ష కొనసాగుతుందని ఆమె స్పష్టంచేశారు. కాగా నేడు 3వ రోజు దీక్షను కొనసాగిస్తున్న కవిత ను కలిసిన దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ బిరుదురాజు వెంకటేశ్వర రాజు ఆమె దీక్షకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు వెలుగుమాట్ల బాధితులకు అండగ నిలిచిన తర్వాత జరిగిన పరిణామాలు అందరికి తెలుసని నేడు అర్హులైన పేదలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ స్కీమ్ అందిచడమనేది కవిత సాధించిన విజయమన్నారు.

## ఎంఈఓ జయరాములు ఆకస్మిక తనిఖీ





తొలి సమయం పెబ్బేరు మార్చి 11

పెబ్బేరు మండల విద్యాశాఖ అధికారి జయరాములు గారు పీ.ఎం శ్రీ. ప్రాథమికోన్నత పాఠశాల బునియాదిపూర్ బుధవారంనాడుమధ్యాహ్నం వేళల సందర్శించడం జరిగింది . ఈ తనిఖీలో భాగంగా పాఠశాలలో అమలవుతున్న ఎఫ్ ఎల్ ఎస్,ఎఫ్ ఎల్ ఎన్ ప్రోగ్రాంలతోపాటు విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల పనితీరునుపరిశీలించారు. తరగతిగదిలోతెలుగు,గణితం,ఇంగ్లీష్ విషయాలలో విద్యార్థులను ప్రత్యక్షంగా పరిశీలించి వారి ప్రదర్శన సంతృప్తికరంగా ఉందని ప్రశంసించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి వారికి విద్యార్థుల భోజన విషయంలో విలువైన సూచనలు ఇచ్చారు.. ఈకార్యక్రమంలోపాల్గొన్నవారు ఉపాధ్యాయుడు దయానంద్, అనురాధ, కీర్తి తదితరు పాల్గొన్నారు...

## ఆస్తి కోసం కన్నతల్లిని ఇబ్బంది పెడుతున్న కొడుకు

### బాధితురాలికి అండగా నిలిచిన దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్

తొలిసమయం, కొత్తగూడెం, మార్చ్ 11 :



సుజాతనగర్ మండలం నరసింహసాగర్ కు చెందిన దంసలపూడి పద్మ అనే మహిళను తన కొడుకు నాగరాజు ఆస్తి కోసం కొడుతూ తిడుతూ ప్రతిరోజు ఇబ్బంది పెడుతున్నాడు. ఇబ్బందులు తట్టుకోలేక ఆ మహిళ దిశ ప్రొటెక్షన్ టౌన్ అధ్యక్షురాలు అరుణ ను ఆశ్రయించింది. దిశ ప్రొటెక్షన్ ఫౌండేషన్ చైర్మన్ బీవీ రాజు, ఉపాధ్యక్షులు కళ్యాణి, జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి, జిల్లా జనరల్ సెక్రెటరీ పిట్టల కమలమ్మ సూచనతో టౌన్ అధ్యక్షురాలు బొల్లం అరుణ ఆధ్వర్యంలో బాధిత మహిళ దంసలపూడి పద్మతో మాట్లాడిన సభ్యులు ఆమె సమస్యను తెలుసుకుని సుజాతనగర్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్సై రమాదేవి ని కలిసి పద్మ న్యాయం జరిగేలా చూడాలని మాట్లాడి బాధితురాలు కొడుకుపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ మండల ప్రెసిడెంట్ దేవరపల్లి రజిని, జగన్నాధపురం మండల ప్రెసిడెంట్ గడ్డం జ్యోతి, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మందకృష్ణ వేణి, దిశా సభ్యురాలు బిందు పాల్గొన్నారు.

## అంగన్వాడీ విద్యార్థులకు దుస్తులు, చెప్పులు అందించిన బటర్ఫ్లై చారిటబుల్ ట్రస్ట్



తొలిసమయం, పాల్వంచ, మార్చ్ 11 :

బటర్ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో పాల్వంచ మండలంలోని బంద్రుగొండ గ్రామపంచాయతీ పరిధిలోని కోయగట్టు గ్రామంలోనిఅంగన్వాడీ కేంద్రంలో చదువుకుంటున్న నిరుపేద 40 మంది విద్యార్థులకు విలువైన బట్టలు చెప్పులను పంపిణీ చేశారు. చిన్నారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యా ర్థులకు అవసరమైన సహాయం అందించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బటర్ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ నీలేష్ ఇండియన్, వాలంటీర్ రూప్లా నాయక్, గ్రామ సర్పంచ్, అంగన్వాడీ టీచర్ సుజాత గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరీక్షల ఒత్తిడికి లోను కావద్దు : ఏఆర్. ఎస్ఐ నరసయ్య

తొలిసమయం, లక్ష్మిదేవిపల్లి, మార్చ్ 11 :




శనివారం నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ లక్ష్మిదేవిపల్లి మండలం చాతకొండ ప్రభుత్వ పాఠశాలలో అవర్ నేచురల్ కూల్ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పదో తరగతి విద్యార్థులకు చాతకొండ బేటాలియన్ ఏఆర్. ఎస్ఐ బి నరసయ్య పాఠశాల హెచ్ఎం, మండల ఎంఈఓ లతో పరీక్షలకు అవసరమైన స్టేషనరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థులు పరీక్షలను భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు, కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమ శిక్షణతో చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. చదువుతో పాటు మంచి విలువలను కూడా అలవర్చుకోవాలని, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనపకుండా ప్రశాంతంగా ఉండాలని, సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు మరియు ఇతర దృష్టి మళ్లించే అంశాల నుండి దూరంగా ఉండి పూర్తిగా చదువుపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఇచ్చే మార్గదర్శకాలను పాటిస్తూ పరీక్షలకు సిద్ధమవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అవర్ నేచురల్ కూల్ సంస్థ మేనేజర్ అతహర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బేటాలియన్ ఎంటి గ్రూప్ సభ్యులు హనుమంతు, మహేష్, రఘు, రాయ్, శ్రీను, గురవయ్య విద్యార్థులు పాల్గొన్నారు.